కాంగ్రెస్‌తోనే పేదరిక నిర్మూలన


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

సుల్తానాబాద్‌: కాంగ్రెస్‌తోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆరో వార్డులో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ అధికారంలోకి రాగానే ఆరోవార్డులోని పేదలకు ఇందిరమ్మ గృహాలతో పాటు నిరుపేదలను ఆదుకుంటామన్నారు. కౌన్సిలర్‌ ఉట్ల వరప్రదీప్‌, చింతల రాజు, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్‌, సింగిల్‌విండో చైర్మన్‌ శ్రీగిరి శ్రీనివాస్‌, మాజీ సర్పంచ్‌ అన్నయ్య గౌడ్‌, గజభీంకర్‌ శ్రీనివాస్‌, ధర్మయ్య, యాదగిరి, తిరుపతి, కుమార్‌, నరేశ్‌ కనకయ్య, పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పిస్తాం

ప్రభుత్వ జూనియర్‌ కళాశాల మైదానంలో కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు వాకర్స్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్‌, కుమార్‌ కిషోర్‌, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, గరిగె శ్రీనివాస్‌ శ్రీనివాస్‌ రెడ్డి రాజయ్య, సంతోష్‌ రావు, రఫీక్‌, తిరుపతితో సహా పలువురు పాల్గొన్నారు.

జూలపల్లి: కోనరావుపేటలో విజయరమణరావుకు మద్దతుగా కాంగ్రెస్‌ నాయకులు ప్రచారం చేశారు.

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి సోదరి సౌభాగ్య, తనయుడు గీట్ల రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌ అభ్యర్థి విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో సొంతగూటికి (కాంగ్రెస్‌)లో చేరారు. కాల్వశ్రీరాంపూర్‌, కూనారం, వెన్నంపల్లి, మంగపేట పలు గ్రామాల నాయకులు తదితరులున్నారు. శ్రీరాంనగర్‌లో కాంగ్రెస్‌ అభ్యర్థి విజయరమణారావు సతీమణి పావని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని మొట్లపల్లి, కిష్టంపేట, మీర్జంపేట, తారుపల్లిలో విజయరమణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎలిగేడు: ఓదెల మండలం గోపరపల్లెకు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు గోపరపల్లి ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, వార్డుసభ్యులు గోపు రవీందర్‌ రెడ్డి, రైతు సమన్వయసమితి కుమార్‌రెడ్డి, కొలనూరు, ఉప్పరపల్లితోపాటు మండలకేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్‌ యూనియన్‌ జిల్లా గౌరవ సలహాదారు తిరుపతి, పలువురు కాంగ్రెస్‌లో చేరగా విజయరమణారావు పార్టీలోకి ఆహ్వానించారు.

ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మొద్దు


కాచాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న దాసరి మనోహర్‌రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

- పెద్దపల్లి బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌ రెడ్డి

సుల్తానాబాద్‌ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏడో వార్డులో పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దన్నారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు భంగపాటు తప్పదని, పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌ రెడ్డి అన్నారు. వెంకట్రావుపల్లె, కాచాపూర్‌, కుమ్మరికుంటలో నిర్వహించిన రోడ్‌ షోలో పాల్గొని మాట్లాడారు. వెంకట్రావుపల్లెలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్‌ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌, ఎంపీపీ రమాదేవి, వైస్‌ ఎంపీపీ రమేశ్‌ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్‌: మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్‌ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎలిగేడు: ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌ గెలిపించాలని మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీదుర్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గర్రెపల్లిలో..

సుల్తానాబాద్‌ రూరల్‌: బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి, దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా సుల్తానాబాద్‌ మండలం గర్రెపల్లిలో ఎంపీపీ బాలాజీరావు, మాజీ సర్పంచ్‌ అజయ్‌గౌడ్‌, మాజీ సింగిల్‌విండో చైర్మన్‌ రమేశ్‌గౌడ్‌, తదితరులు ప్రచారం చేశారు.

దాసరి సతీమణి ప్రచారం..

ఓదెల: పెద్దపల్లి బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత పొత్కపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

సుల్తానాబాద్‌ : పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌ రెడ్డికి మద్దతుగా మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ ముత్యం సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

క్లుప్తంగా

విద్యుత్‌ స్తంభాల ఏర్పాటు


పనులు పరిశీలిస్తున్న ఏఈ శంకరయ్య

సుల్తానాబాద్‌ : పట్టణ ప్రజలకు నిరంతర విద్యుత్‌ అందించేందుకు కృషిచేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రంగు శంకరయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీరాంపూర్‌ క్రాస్‌రోడ్డు, రాజీవ్‌ రహదారి పక్కన విద్యుత్‌ స్తంభాలు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలకు లో వోల్టేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారులు, కార్యాలయాలకు నిరంతరం విద్యుత్‌ అందించేలా చూస్తున్నట్లు చెప్పారు. సకాలంలో విద్యుత్‌ బకాయిలు చెల్లించాలని కోరారు.

పోల్‌ చిట్టీల పంపిణీ


పంపిణీ చేస్తున్న బీఎల్‌వోలు

సుల్తానాబాద్‌ : ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారందరికీ పోల్‌ చిట్టీలను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్‌ మధుసూదన్‌ రెడ్డి, మున్సిపల్‌ కమిషనర్‌ మల్లికార్జున్‌ తెలిపారు. మంగళవారం పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో బీఎల్‌వోలు చిట్టీలు అందజేశారన్నారు. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలలో అర్హులైన వారు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, అధికారులు మున్సిపల్‌ అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి



జూలపల్లి: ముదిరాజ్‌కు ఐక్యంగా ఉండాలని ముదిరాజ్‌ మహసభ మండల అధ్యక్షుడు జెట్టి సతీశ్‌ అన్నారు. మండలంలోని వడ్కాపూర్‌లో మండల అధ్యక్షుడు సతీశ్‌ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్‌ కమ్యూనిటీ భవనం ముందు జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐకమత్యంతో ఉండి, తమ హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్‌ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కనకట్ల స్వామి, నాయకులు తీగెల రమేశ్‌, జెట్టి రాజయ్య, శ్రీనివాస్‌, వెంకటేశం, సంపత్‌, దావర్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నూనేటి సంపత్‌ యాదవ్‌


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్‌: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ నూనేటి సంపత్‌ యాదవ్‌ అన్నారు. మంగళవారం నిర్వహించిన మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించాలన్నారు. మండలంలో రూ.5కోట్లతో చేపట్టిన ఈజీఎస్‌ పనులపై సోషల్‌ ఆడిట్‌ జరుగుతుందన్నారు. ఉపాధిపనులపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఏపీవో మంజుల సూచించారు. మిషన్‌ భగీరథ నీటి వినియోగంపై ప్రజలు ఆసక్తి చూపడం లేదని, కొన్ని గ్రామాల్లో పైపులైన్లు వేసినా కనెక్షన్లు ఇవ్వలేదని సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ ఇవ్వడంలేదని వెన్నంపల్లి ఎంపీటీసీ జట్టి దేవయ్య ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనా చారి, ఎంపీటీసీలు జట్టి దేవయ్య, సుముకం నిర్మల, కొల్లూరి రమాదేవి, బొల్లమల్ల కౌసల్య, గద్దం రాంచంద్రం, కదురు మానస, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


మాట్లాడుతున్న ఎస్సై రవి ప్రసాద్‌

రామగిరి: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్‌ కోరారు. మంగళవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో యువత, ప్రజలు, రాజకీయ నాయకులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈనెల 30న నిర్వహించే ఎన్నికల నిర్వహణకు ఓటర్లు, ప్రజలు సహకరించాలని కోరారు. అల్లర్లకు పాల్పడినా, రెచ్చగొట్టినా, చర్యలు తీసుకుంటామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు సహకరించాలలన్నారు. ప్రజలు నిర్భయంగా తమఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ప్రచార రథాల హోరు

- మంథనిలో ఉద్రిక్తత



మంథని: మంథనిలో పోటాపోటీగా ప్రచారం రథాల హోరుతో ఉద్రిక్తతకు దారితీసింది. మంగళవారం మంథని ప్రధాన చౌరస్తా, అంబేడ్కర్‌ కూడలిలో కాంగ్రెస్‌ ప్రచారం రథం చేరగా కొద్ది సేపటికే బీఆర్‌ఎస్‌ ప్రచారం రథం అక్కడికి చేరుకుంది.రెండు పార్టీల్లో ప్రచార రథాలు పోటాపోటీ ప్రచారంతో ఇరు పార్టీల నాయకులు నాయకులు అక్కడికి చేరుకున్నారు. వారి వాహనాల ముందు నృత్యాలతో పాటు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో రెండు పార్టీల నాయకులతో ప్రధాన చౌరస్తా కిక్కిరిసిపోయింది. దీంతో ట్రాఫిక్‌ స్తంభించడంతో ఇరు పార్టీల నాయకులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. మంథని సీఐ సతీశ్‌, ఎస్సై కిరణ్‌ ఇరు పార్టీల వారిని సముదాయిస్తూ వాహనాలను పంపి వేస్తుండగా మరో వాహనం చేరకుంది. ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు దూసుకురావడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరుపార్టీల నాయకులకు సమస్య వివరించడంతో శ్రేణులు శాంతించారు. పెద్దపల్లి డీసీపీ డాక్టర్‌ చేతన మంథనికి చేరుకొని పరిస్థితిపై ఆరాతీశారు. మరోసారి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలని ఆదేశించినట్లు సమాచారం.

ధర్మపురి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మణ్‌కుమార్‌

వెల్గటూర్‌: నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ధర్మపురి కాంగ్రెస్‌ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌ కుమార్‌ అన్నారు. కుమ్మరిపల్లి, బీరుసాని గ్రామాలకు చెందిన సుమారు 350 మంది పలు పార్టీల కార్యకర్తలు మంగళవారం లక్ష్మణ్‌ కుమార్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

మీ బిడ్డగా..ఆశీర్వదించండి

గొల్లపల్లి: మండలంలోని ఆత్మకూర్‌, దమ్మన్నపేట, లక్ష్మీపూర్‌,భీంరాజ్‌పల్లి, గొల్లపల్లి, శ్రీరాముపల్లిలో కాంగ్రెస్‌ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌ కుమార్‌ ప్రచారం నిర్వహించారు

ధర్మారం: మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య, మాజీ ఉపసర్పంచ్‌ ఓడ్నాల శంకరయ్య మంగళవారం ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్‌ సమక్షంలో కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. బ్లాక్‌ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, బొడ్డు మల్లయ్య, నిశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడ్‌ కూసినా ముసుగు వేయరా ?


మండల కేంద్రంలోని చౌరస్తాలో ముసుగు వేయని వెంకటస్వామి (కాకా) విగ్రహం

ఎన్నికల కోడ్‌ అమలులో ఉన్నందున ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫ్లెక్సీలు తొలగించడంతోపాటు నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని నిబంధనలు ఉన్నా పదిహేను రోజులైనా అధికారులు మాత్రం ఇంకా మేలుకోలేదు. జిల్లా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు వెంకటస్వామి విగ్రహానికి ముసుగు వేయడం మరిచారు.. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు స్పందించి వెంకటస్వామి విగ్రహానికి ముసుగు వేయాలని కోరుతున్నారు....

– సాక్షి ఫొటోగ్రాఫర్‌, పెద్దపల్లి

నేడు గణపతి హోమం

గోదావరిఖని టౌన్‌ : శ్రీ కోదండ రామాలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం గణపతి హోమం, అయ్యప్ప మాలధారణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ గుమ్మడి కుమారస్వామి తెలిపారు. మాలధారణ అనంతరం అన్నదానం (భిక్ష) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌ అబద్ధపు హామీలు నమ్మకండి

- మంత్రి కొప్పుల ఈశ్వర్‌


బొమ్మారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి ఈశ్వర్‌

వెల్గటూర్‌: కాంగ్రెస్‌ నాయకులు చెప్పే అబద్ధపు హామీలు నమ్మవద్దని మంత్రి కొప్పుల ఈశ్వర్‌ అన్నారు. కోటిలింగాలలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది మంత్రి కొప్పుల ఈశ్వర్‌ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా అధికారంలో ఉండి ఏమీ చేయని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఇప్పుడు మళ్లీ ఆరు గ్యారంటీల పేరుతో అంటూ కొత్త నాటకాలకు తెరతీశారని, ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నాన్న గెలుపు కోసం కూతురు ప్రచారం

పెగడపల్లి: ధర్మపురి ప్రజలకు అండగా ఉంటూ అహర్నిశలు ప్రజా సేవకు అంకితమైన బీఆర్‌ఎస్‌ అభ్యర్థి ఈశ్వర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కూతురు నందిని కోరారు. మండలంలోని నంచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ శోభ, నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

ధర్మారం: బీఆర్‌ఎస్‌కు మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, బొమ్మారెడ్డిపల్లి, ధర్మారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్‌ కమిషనర్‌


అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాములు

కోల్‌సిటీ: ఓటుహక్కు వజ్రాయుధమని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని రామగుండం మున్సిపల్‌ కార్పొరేషన్‌ కమిషనర్‌ సీహెచ్‌.నాగేశ్వర్‌ అన్నారు. మున్సిపల్‌ కార్పొరేషన్‌ కార్యాలయంలో మంగళవారం స్వీప్‌ ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారికి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభివృద్ధి కోసం సరైన అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. కళాజాత బృందం ఆట, పాట నిర్వహించారు. కార్యక్రమంలో లేబర్‌ ఆఫీసర్‌ శ్రీధర్‌, స్వీప్‌ జిల్లా నోడల్‌ అధికారి రావుఫ్‌ ఖాన్‌, రామగుండం స్వీప్‌ నోడల్‌ అధికారి స్వరూపరాణి, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

కళాజాత ప్రదర్శన

మున్సిపల్‌ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో కళాజాత ఆధ్వర్యంలో ఓటుహక్కు ప్రాధాన్యంపై కళాకారులు అవగాహన కల్పించారు. గోదావరిఖనిలోని లెనిన్‌నగర్‌, సీతానగర్‌ తదితర ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు పాటలు, ఆటలతో ఆకట్టుకునే ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో మెప్మా, మున్సిపల్‌ సిబ్బంది, ఐసీడీఎస్‌, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

కమాన్‌పూర్‌: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమన ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్సై బేతు రాములు అన్నారు. మండలకేంద్రంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటువేయాలన్నారు. పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ




మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ బీఆర్‌ఎస్‌

మహాముత్తారం: ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ మంథని నియోజకవర్గంలో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. మారుమూల ప్రాంతంలో ప్రచారానికి వెళ్లిన బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ నాయకులు పరస్పరం దాడులు చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ నాయకులు నల్లగుంట మీనాజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపూర్‌ గ్రామంలో ప్రచారం చేపట్టారు. ప్రచారం పూర్తయిన అనంతరం తిరిగి వస్తున్న క్రమంలో కిష్టాపూర్‌ గ్రామ సమీపంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. ఈ పరస్పర దాడుల్లో కాంగ్రెస్‌ పార్టీకి చెందిన మంథని– ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన సర్పంచ్‌ సిరికొండ బక్కారావుకు తీవ్రగాయాలయ్యాయి. అదేవిధంగా మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ బీఆర్‌ఎస్‌ నాయకుడు మందల రాజిరెడ్డికి సైతం గాయాలైనట్లు తెలిసింది. ఈ దాడుల్లో కాంగ్రెస్‌ నాయకుడు బక్కారావు కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయమై మహాముత్తారం పోలీసులను వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

పైప్‌లైన్‌ లీకేజీ



సుల్తానాబాద్‌ : పట్టణంలోని పాత సినిమా టాకీస్‌ ఎదురుగా ఉన్న సర్వీసింగ్‌ సెంటర్‌ ముందు పైపులైన్‌ లీకేజీ అయింది. దీంతో రోడ్డుపైనే నీరు వృథాగా పోతోంది. పైప్‌లైన్‌ లీకేజీ కాకుండా వెంటనే సంబందిత అధికారులు మరమ్మతు చేయాలని, నిరంతరం నీటి సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు